


మన

# జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 211 | పేజీలు : 8 | వెల : రూ.2/- | 13-04-2024 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# పాలకులపై ప్రజల నమ్మకం సడలుతోందా !

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ప్రపంచవ్యాప్తంగా 24 ప్రముఖ దేశాల్లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం సగటున 59 శాతం ప్రజలు బహు-పార్టీ ప్రజాస్వామ్య దేశ పాలకుల పాలనపై అసంతృప్తితో ఉన్నారని, 74 శాతం జనులు ఎన్నికైన నాయకులు పౌరుల ఆలోచనలు/అభిప్రాయాలను బుట్టదాఖలా చేస్తున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా తమ అవసరాలను పట్టించుకోవడంలో విఫలం అయ్యాయని 42 శాతం ప్రజలు తేల్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై అసంతృప్తి అధికంగా ఉండడమే కాకుండా పలు దేశాల్లో క్రమంగా పెరగడం జరిగిందని ఇటీవల విడుదలైన "ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రజల కనీస అవసరాలైన ఆర్థిక వెసులుబాటు,





ఉద్యోగ ఉపాధులు, కనీస వేతనాలు, ద్రవ్యోల్బణ అదుపు, సామాజిక భద్రత, మౌళిక వసతుల కల్పన, ప్రజారోగ్యం, పేదరికం, అవిద్య లాంటి సమస్యలకు




సమాధానాలు వెతకడంలో ప్రజాస్వామ్య పాలకులు ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని తేలింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన నాయకులు నిష్పాక్షిక పాలనను అందించడానికి ఆరోగ్యకర ప్రజాస్వామ్య పాలనకు మరి కొన్ని వ్యవస్థీకృత మార్పులు తీసుకురావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అర్హత కలిగిన మహిళలు/పేద వర్గాల ప్రజలు ఎన్నికైనట్లైతే పాలన మెరుగ్గా ఉంటుందని, మత విశ్వాసాలు మెండుగా ఉన్న పాలకుల పట్ల అధిక ప్రజలు సదాభిప్రాయంతో లేరని కూడా తేలడం విశేషం. బలమైన నాయకత్వం ఉంటేనే మేలు ఎక్కువగా జరుగుతుందని కూడా ప్రజలు నమ్మడం గమనించారు. ప్రజాస్వామ్య పాలకుల కన్న నిరంకుశ లేదా

2..

# దెబ్బకు దిగొచ్చిన మాల్దీవులు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- తత్వం బోధపడితేనే గాని బుద్ధిరాదంటూరు పెద్దలు. ఈ సూత్రం మాల్దీవులకు కరెక్ట్ సరిపోతుంది చైనా అండ చూసుకుని భారత్‌తో మాల్దీవులు కయ్యానికి దిగింది దీంతో మాల్దీవులకు ప్రధాన ఆర్థికవనరు అయిన పర్యాటకరంగం ఒక్కసారిగా కుదేలైంది. ఆర్థికంగా ఎదురుదెబ్బలు తగలడంతో దిద్దుబాటు చర్యలకు దిగింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో కాళ్లబేరానికి దిగొచ్చింది. ఏప్రిల్ 8న భారత రాయబార కార్యాలయంతో మాల్దీవుల అసోసియేషన్ ఆఫ్ ట్రావెల్ ఏజెంట్స్ అండ్ టూర్ ఆపరేటర్స్ సమావేశం అయ్యారు. భారత్‌లో ముఖ్యమైన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించేందుకు అనుమతి ఇప్పించాలని




2..

# రామేశ్వరం కేఫ్‌లో బాంబు అమర్చిన నిందితుడు అరెస్ట్

బెంగళూరు మన జనప్రగతి ఏప్రిల్ 12:- కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్‌లో పేలుడు ఘటన సంచలన సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఎన్ఐఏ కీలక పురోగతి సాధించింది. బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో కీలక నిందితుడిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేసింది. రామేశ్వరం కేఫ్‌లో బాంబు అమర్చిన నిందితుడు, ఉగ్రవాది షాజిబ్ హుస్సేన్‌ను అరెస్ట్ చేసింది ఎన్ఐఏ. నిశితంగా దర్యాప్తుతో పాటు నిఘా తర్వాత ఎన్ఐఏ అతడిని అరెస్ట్ చేసి ఈ కేసులో విజయం సాధించింది. చాలా నెలలుగా పరారీలో ఉన్న ఉగ్రవాదిని హుస్సేన్‌ను పట్టుకుంది. పేలుళ్ల తర్వాత అతను అస్సాం,

2..




# బెంగళూర్ కేఫ్ పేలుడు కేసు బెంగాల్‌లో టీఎంసీ వర్సెస్ బీజేపీ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- బెంగళూర్‌లో రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడుకు పాల్పడిన ఇద్దరు నిందితులను పశ్చిమ బెంగాల్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అరెస్ట్ చేసింది. అయితే ఈ పరిణామం బెంగాల్‌లో రాజకీయ రచ్చకు దారి తీసింది. అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. శుక్రవారం రాష్ట్రంలోని తూర్పు మిడ్నాపూర్ జిల్లాలో ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేశారు. రాష్ట్రం ఉగ్రవాదులకు స్వర్గధామంగా



మారిందని బీజేపీ విమర్శలు గుప్పించింది. అయితే, ఈ ఆరోపణలపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టైన ఇద్దరు వ్యక్తులు ఈ రాష్ట్రానికి చెందిన వారు కాదని, వారు ఇక్కడ దాక్కున్నారని, రెండు గంటల్లో వారిని అరెస్ట్ చేశామని ఆమె అన్నారు. బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదని

2..

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా వస్తుంది: ప్రధాని నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా లభిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా శుక్రవారం ఉధంపూర్‌లో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు స్టార్ క్యాంపెయినర్‌గా మోదీ ప్రసంగించారు. "నాపై విశ్వాసం ఉంచితే



60 ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మాట ఇచ్చాను.

2..

# ఫ్యామిలీ వీసాను మరింత కఠినతరం చేసిన యూకే

## వేతన పరిమితి భారీగా పెంపు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- వలసలను అడ్డుకునేందుకు యూకే ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని అమల్లోకి తెచ్చింది. కుటుంబ వీసా నిబంధనలను రిషి సునాక్ సర్కారు మరింత కఠినతరం చేసింది. ఫ్యామిలీ వీసాదారులకు అవసరమైన ఆదాయ పరిమితిని రెట్టింపు చేసింది. ఇకపై బ్రిటన్ పౌరులు, శాశ్వత నివాసితులు (భారత వారసత్వం ఉన్నవారితో సహా) తమ బంధువులను కుటుంబ వీసాపై తీసుకురావాలనుకుంటే.. కనీస వార్షిక వేతన పరిమితిని 55 శాతం పెంచినట్టు గురువారం




ప్రకటించింది. ఈ నిబంధనను బ్రిటన్ సర్కారు గతేడాదే ప్రకటించగా.. ప్రస్తుతం అమల్లోకి వచ్చింది.తాజా నిబందనల ప్రకారం ఎవరైనా కుటుంబ వీసాకు స్పాన్సర్ చేయాలంటే.. వారి కనీస

5..

# రోజుల వ్యవధిలోనే ఢిల్లీలో రాష్ట్రపతి పాలన..

## బీజేపీపై ఆప్ సంచలన ఆరోపణ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ ప్రస్తుతం ఆయన జుడీషియల్ రిమాండ్‌పై తీహార్ జైలులో ఉన్న నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఆప్ సంచలన ఆరోపణలు చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో

2..




మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
13 -04-2024

# పాలకులపై ప్రజల నమ్మకం

అధికారవాద పాలకులు కావాలని ఇండియాలో 85 శాతం, ఇండోనేషియాలో 77 శాతం, దక్షిణ ఆఫ్రికాలో 66 శాతం, బ్రెడజిల్‌లో 57 శాతం అభిప్రాయపడగా యూకెలో 37 శాతం, యూఎస్‌లో 32 శాతం మంది నమ్మడం విచిత్రంగా ఉన్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆర్థిక పథకాల రచనపై నమ్మకం సడలడం, సగటు తలసరి ఆదాయాలు పెరిగినప్పటికీ ధనికులు త్వరగా అత్యధిక సంపన్నులుగా ఎదుగుతున్నారని, పేదలు పేదరికంతోనే సంసార సాగరాల్లో కష్టంగా ఈదుతూ అసమానతలను పెంచడం జరుగుతున్నట్లు గమనించారు. పాలకుల ప్రయోజనాల కోసం పర్యావరణ విచ్ఛిన్న పథకాలు, సంపన్న కార్పొరేట్లకు పన్నుల్లో అధిక రాయితీలు, కార్మికుల వేతనాల్లో స్వల్ప వృద్ధి లాంటి ఆలోచనలే రాజ్యమేలుతున్నాయని తెలుస్తున్నది. పెరుగుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభా విస్ఫోటనం వల్ల మానవీయ విలువలు పలుచబడుతున్నాయని స్పష్టం అవుతున్నాయి. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ విడదీయరాని సంబంధాన్ని పెనవేసుకుంటున్నాయి. ఆధునిక రాజకీయ నాయకులు, సంపన్నులు ఆస్తులను అపరిమితంగా పెంచుకోవడానికి ప్రజాస్వామ్య చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారు. గుండె నిపుణులు మార్పిడితో ప్రాణం పోస్తున్నారు. మెదడు నిపుణులు పని తీరును మెరుగుపర్చుతున్నారు.



కాని మానవీయ విలువలను, బడుగుల ఆకలి కేకలను, పర్యావరణ అనారోగ్యాలను మెరుగు పరిచే నాథుడే కరువైనాడు. ఆధునిక జీవనశైలి భ్రాంతిలో శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా వాడడంతో పర్యావరణ విధ్వంసం, వాతావరణ ప్రతికూల మార్పులు అనుభవంలోకి వస్తున్నాయి. నీటి నిల్వల పట్ల నిర్లక్ష్యంతో నేడు గుక్కెడు నీటికి నానాతిప్పలు పడాల్సిన అగత్యం ఏర్పడింది. ఆధునిక భారతం తాగు నీటికి సహితం తహతహలాల్సిన దుస్థితి రావడం ఖండనీయం. ప్రపంచ జనాభాలో భారతం 17.5 శాతం ఉన్నది. ప్రపంచ నేల విస్తీర్ణంలో భారత్ 2.4 శాతం మాత్రమే ఉన్నది. పాలకుల పుణ్యమా అని 2014 వివరాల ప్రకారం 178 దేశాల పర్యావరణ నిర్వహణ సూచీలో భారత్‌కు 155వ స్థానం దక్కగా, 2022లో 180 దేశాల జాబితాలో భారత్ చివరన 180వ స్థానానికి దిగజారడం పాలకుల పాలనకే కాకుండా ప్రజలకు ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. మన పాలకుల అప్రాధాన్య పథకాలతో వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూ ఆర్థికాభివృద్ధికి అడ్డుకట్ట వేస్తూ అసమానతల అగాధాలను పెంచుతూ తమ ఉనికినే ప్రమాదంలోకి నెట్టుతున్నారని జనం అభిప్రాయపడుతున్నారు. నేటి రాజకీయ నాయకులు కొన్ని సందర్భాల్లో అన్ని విషయాలు తెలిసి 'నక్కల' వలె మరి కొన్ని సందర్భాల్లో ఒకే విషయంలో పూర్తి అవగాహన కలిగిన 'ముళ్ల పందుల' వలె పాలన నిర్ణయాలు తీసుకోవాలి. దురదృష్టవశాత్తుగా పాలకులు ఏ పథకాలు చేపట్టినా దాని వెనుక ఓటర్ల ఆకర్షణ, స్వార్థపూరిత ఆలోచనలు దాగి ఉంటున్నాయి. బడా వ్యాపారవేత్తలు లాభాల లెక్కల్లో సాధారణ కుటుంబాలు సభ్యులందరి శ్రేయస్సును కోరుకుంటున్నారు. మహిళలు సంపాదించినా ఆర్థిక స్వేచ్ఛకు ఆమడ దూరంలో నిలుస్తున్నారు. కుటుంబ యోగక్షేమాలకు మహిళలే పునాదులుగా నిలుస్తున్నారు. పురుషుల కన్న స్త్రీలు ఎక్కువ కష్టపడుతున్నప్పటికీ ప్రాధాన్యంలో పాతాళాన నిలుస్తున్నారు.



ప్రపంచ మానవాళి అధిక సంరక్షణ, తక్కువ పోటీని కలిగి ఉండే విధంగా పాలకుల పాలన కొనసాగాలి. పురుషులను చూసి మహిళలు నేర్చుకోవడానికి బదులు మహిళల ఓపిక, ఆర్థిక క్రమశిక్షణ, కుటుంబ శ్రేయో చర్యల విషయాలను చూసి పురుష పుంగవులు నేర్చుకొని సమానత్వ సుస్థిర సమాజ నిర్మాణానికి దోహదపడే రీతిలో పాలకులు అడుగులు వేయాలని కోరుకుందాం.

# దెబ్బకు దిగొచ్చిన మాల్దీవులు


ప్రాధేయపడ్డారు. తిరిగి భారతీయ పర్యాటకులను రప్పించేందుకు ప్రచారం నిర్వహిస్తామని కోరారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు భారత హైకమిషనర్‌కు విన్నవించారుమాల్దీవులకు భారత్ కీలకమైన ఆర్థికవనరుగా ఉంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఒక ప్రధాన



గమ్యస్థానంగా మరింత ప్రోత్సహించేందుకు భారత్‌లోని ప్రముఖ ట్రావెల్ అసోసియేషన్‌లు, పరిశ్రమ వర్గాలతో భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తున్నామని ట్రావెట్స్ సంస్థ పేర్కొంది. ఇండియాలో కీలకమైన ప్రధాన నగరాల్లో రోడ్ షోల నిర్వహణకు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఇతర ప్రముఖులను రప్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇరుదేశాల మధ్య పర్యటక సంబంధాలను పెంపొందించడంలో భారత హైకమిషన్‌తో కలిసి పనిచేస్తామని ట్రావెట్స్ సంస్థ తెలిపింది మాల్దీవుల పర్యాటకుల విషయంలో మొదటి స్థానంలో ఉండే భారత్.. ప్రస్తుతం ఆరోస్థానానికి చేరింది. ఈ ఏడాదిలో ఏప్రిల్ 10 నాటికి మాల్దీవులకు మొత్తం 6,63,269 మంది టూరిస్టులు వచ్చారు. 71,995 మందితో చైనా అగ్రస్థానంలో ఉంది. బ్రిటన్ (66,999), రష్యా (66,803), ఇటలీ (61,379), జర్మనీ (52,256), భారత్ (37,417)లు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దీంతో, మాల్దీవుల ఆదాయం గణనీయంగా పడిపోయింది.

ఇటీవల ప్రధాని మోడీ కేంద్రపాలిత ప్రాంతమైన లక్ష్యదీప్‌ను సందర్శించి.. భారతీయులు ఈ ప్రాంతాన్ని సందర్శించి పర్యాటకరంగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. దీంతో మాల్దీవులు.. మోడీపై అక్కసు వెళ్లగక్కారు. అవమానకరమైన రీతిలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీంతో భారతీయులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మాల్దీవుల పర్యటనలను రద్దు చేస్తున్నారు. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు కూడా తెగిపోయాయి. ప్రస్తుతం భారతీయ పర్యాటకుల సంఖ్య మరింత పడిపోవడంతో మాల్దీవులు కాళ్లబేరానికి దిగొచ్చింది.

# నిందితుడి అరెస్ట్




మార్చి 1న బెంగళూర్‌లోని ప్రసిద్ధ రామేశ్వరం కేఫ్‌లో పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 10 మంది గాయపడ్డారు. మాస్కు ధరించి వచ్చిన ఓ వ్యక్తి బాంబు ఉన్న బ్యాగును అక్కడే వదిలి వెళ్లిన వీడియోలు సీసీటీవీలో రికార్డయ్యాయి. పేలుడుతో తక్కువ తీవ్రత ఉన్న ఐఈడీ వాడటంతో ప్రాణనష్టం తప్పింది. అయితే, అప్పటి నుంచి నిందితుడిని పట్టుకునేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ), బెంగళూర్ క్రైం ఇన్వెస్టిగేషన్ టీం వెతుకుతూనే ఉన్నాయి. నిందితులను పట్టించిన వారికి రివార్డు కూడా ప్రకటించాయి. ఎట్టకేలకు బాంబు అమర్చిన నిందితుడిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. పశ్చిమ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.


# బెంగాల్‌లో టీఎంసీ వర్సెస్

ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలు సూర్తిగా సురక్షితంగా ఉన్నాయా..? అని ప్రశ్నించారు. సీనియర్ టీఎంసీ లీడర్ కునాల్ ఘోష్ కూడా బీజేపీ ఆరోపణల్ని తిప్పికొట్టారు. ఎన్ఐఏకి రాష్ట్ర పోలీసులు సహకారాన్ని అంగీకరించాలని అన్నారు. బెంగళూర్ బ్లాస్ట్ కేసులో ఈ రోజు ముస్సావిర్ హుస్సేన్ షాజేబ్, అబ్దుల్ మతీన్ తాహా అరెస్టయ్యారు. వీరిద్దరు కీలకమైన కుట్రదారులుగా ఉన్నారు. షాజెబ్ బాంబును అమర్చగా.. తాహా లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్లు భావిస్తున్నారు. వీరిద్దరిని పూర్బా మేదినిపూర్ జిల్లాలో కంఠి లేదా కోటాయ్ అనే చిన్న పట్టణంలో ట్రేస్ చేశారు.కంఠి ప్రాంతం బీజేపీ ప్రతిపక్ష నేత సువేందు అధికారికి చెందిన కంచుకోటగా ఉంది. దీంతో కునాల్ ఘోష్ మాట్లాడుతూ.. రామేశ్వరం కేఫ్ బాంబర్లకు సువేందు అధికారికి మధ్య ఉన్న సంబంధాలను పరిశోధించాలని రాష్ట్ర అధికారులను కోరారు. బెంగాల్ పోలీసులు దేశవ్యతిరేక శక్తుల్ని అణిచివేయడంలో దృఢంగా ఉన్నారని, ఇతర ఏజెన్సీలకు సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బెంగళూర్ కేఫ్ బ్లాస్ట్ కేసులో ఒక బీజేపీ కార్యకర్తను కూడా ఎన్ఐఏ అధికారులు ప్రశ్నించడాన్ని కునాల్ ఘోష్ ఎత్తి చూపారు



# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా వస్తుంది

జమ్ము కశ్మీర్‌లో అమ్మలు, అక్కాచెల్లెళ్లకు గౌరవం లభిస్తుందని హామీ ఇచ్చాను. పేదలు రోజుకు రెండు పూటల ఆహారం కోసం బాధపడకూడదని వాగ్దానం చేశాను. నేడు జమ్మూ కశ్మీర్‌లోని లక్షలాది కుటుంబాలు రాబోయే 5 ఏళ్లపాటు ఉచిత రేషన్ పొందుతాయని వాగ్దానం చేస్తున్నాను" అని మోదీ హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలు కేవలం ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే కాదని, దేశంలో బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు జరుగుతున్నాయని మోదీ అన్నారు. ప్రభుత్వం స్థిరంగా ఉన్నప్పుడే సవాళ్లను అధిగమించగలమని, పనులను పూర్తి చేయగలమని అన్నారు. బలహీన కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాల పాటు ఇక్కడి షాపుర్‌కండీ డ్యామ్‌ను ఎలా స్తంభింపజేశాయో గుర్తుండే ఉంటుందని మోదీ అన్నారు. కాంగ్రెస్ పనితీరు ఫలితంగా జమ్మూ రైతుల పొలాలు ఎండిపోయాయని, గ్రామాలు చీకటిలో మగ్గాయని మోదీ విమర్శలు గుప్పించారు. మన రావి నది నీళ్లు పాకిస్థాన్‌కు పోతుండేవని, రైతులకు హామీ ఇచ్చిన మోదీ నిలబెట్టుకున్నారని అన్నారు. కాగా ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఉధంపూర్‌లో భద్రతను బలగాలు కట్టుదిట్టం చేశాయి. బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. డ్రోన్‌ల ఎగరవేతపై బ్యాన్ విధించారు. మొదటి దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్ లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ బీజేపీ తరపున ఇక్కడ పోటీ చేస్తున్నారు. వరుసగా మూడోసారి తిరిగి ఎన్నికవ్వడమే లక్ష్యంగా ఆయన ప్రచారం చేస్తున్నారు.



# రోజుల వ్యవధిలోనే ఢిల్లీలో రాష్ట్రపతి పాలన..

రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, రోజుల వ్యవధిలో అమల్లోకి తీసుకొస్తారని ఆప్ కీలక నేత, మంత్రి అతిషి అన్నారు. సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు రాజకీయ కుట్ర జరుగుతోందని, ఈ మేరకు తమకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని పేర్కొన్నారు కేజ్రీవాల్‌ను నకిలీ కేసులో అరెస్టు చేశారని, ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు జరిగిన కుట్రలో కేజ్రీవాల్ అరెస్ట్ ఒక భాగమని, గతంలో జరిగిన పరిణామాలను చూస్తే బాగా ఆలోచించి కుట్ర చేసినట్టుగా తెలుస్తోందని అతిషి అన్నారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు. మరోవైపు ఢిల్లీలో వివిధ శాఖల్లో ఖాళీలు ఉన్నప్పటికీ కొన్ని నెలలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల భర్తీ నిలిచిపోయిందని అతిషి చెప్పారు కుట్రలో భాగంగా కేజ్రీవాల్ ప్రైవేటు సెక్రటరీని కూడా తొలగించారని మంత్రి అతిషి ఆరోపించారు. ఢిల్లీలో అధికారులను నియమించడం లేదని, బదిలీలు, పోస్టింగ్‌లు లేవన్నారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం కూడా మానేశారని అతిషి పేర్కొన్నారు. కాగా ఆప్ చేసిన ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఆమ్ ఆద్మీ పార్టీ రోజుకో కొత్త కథ అల్లుతోందని కౌంటర్ ఇచ్చింది.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
13 -04-2024

# రౌస్ అవెన్యూ కోర్టుకు కవిత
## సీబీఐ కస్టడీపై తీర్పు రిజర్వ్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అధికారులు అరెస్ట్ చేసి శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం ఐదు రోజులు కస్టడీకి సీబీఐ కోరింది. మరోవైపు ఎటువంటి నోటీసులు లేకుండానే తనను అరెస్ట్ చేయడం అన్యాయమని కవిత పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవిత కీలక పాత్రధారి, సూత్రధారిగా సీబీఐ తెలిపింది. విజయ్ నాయర్, తదితరులతో కలిసి కవిత ప్లాన్ చేసినట్లుగా గుర్తించారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో సమావేశాలు జరిగాయని, కవిత ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలం ప్రకారం కవిత పాత్ర స్పష్టమవుతుందని పేర్కొంది. ఇక ఆప్ నేతలకు సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 ముడుపులు ఇచ్చినట్లుగా గుర్తించారు. కవిత సూచన మేరకు మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ. 25 కోట్లు (రూ.15 కోట్లు ఒకసారి, రూ10 కోట్లు ఒకసారి) అందజేశారు. ఈ విషయాన్ని ఆయన తన వాంగ్మూలంలో వెల్లడించారు. వాట్సాప్ సంభాషణలు కూడా ఈ విషయాలను ధృవీకరిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా సీబీఐ కోర్టుకు సమర్పించింది.



"కవిత పీఏ అశోక్ కౌశిక్ వాంగ్మూలం ప్రకారం అభిషేక్ బోయినపల్లి సూచన మేరకు భారీ మొత్తంలో ఆప్ నేతలకు డబ్బు అందించినట్టు చెప్పాడు. ఆడిటర్ బుచ్చిబాబు స్టేట్‌మెంట్ ప్రకారం కవితకు ఇండో స్పిరిట్స్ సంస్థలో 33 శాతం వాటా ఉంది. ఇవన్నీ మేము ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లలో పొందుపరిచాం. శరత్ చంద్ర రెడ్డికి ఢిల్లీలో కేటాయించిన 5 జోన్లకు ప్రతిఫలంగా జోన్‌కి 5 కోట్లు చొప్పున మొత్తం 25 కోట్లు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. అందుకు శరత్ చంద్ర రెడ్డి ఒప్పుకోలేదు. దీంతో శరత్ చంద్ర రెడ్డిని కవిత బెదిరించారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపారాలకు ఇబ్బంది ఉంటుంది అని కవిత బెదిరించారు." అని సీబీఐ తెలిపింది.కోర్టులో కవిత తన వాదన వినిపించారు. తనను అరెస్ట్ చేస్తున్నారనే విషయం జైలు అధికారులు రాత్రి 10:30కి చెప్పారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో తనకు లీగల్ సలహా కావాలని తాను అడిగానని.. కానీ ఇంతలోనే తనను అరెస్ట్ చేశారని వాపోయారు. కవిత వాదనపై న్యాయస్థానం స్పందిస్తూ.. అరెస్ట్ అప్లికేషన్ ఫైల్‌ను సీబీఐ తమ ముందు పెట్టిందని.. వారికి తామే అనుమతి ఇచ్చినట్లు పేర్కొంది. ఇది కోర్టు పరిధిలోని అంశం అని జడ్జి వెల్లడించారు. కోర్టునే ప్రశ్నించొద్దని కవితకు సూచించారు. అలాగే కోర్టును ప్రశ్నించేలా కౌంటర్ వేయొద్దని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.ఢిల్లీ లిక్కర్ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు హైదరాబాద్‌లో కవితను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రెండు సార్లు ఈడీ కస్టడీకి అనుమతి ఇచ్చింది. అనంతరం మళ్లీ కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. అనంతరం సీబీఐకి కూడా విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. తాజాగా సీబీఐ కూడా అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. సీబీఐ కూడా ఐదు రోజులు కస్టడీ కోరింది. కోర్టు ఏం చెబుతుందో చూడాలి.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కౌంటర్

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పరిశీలించారు.



వ్యవసాయ అధికారులు వడ్లు కొనడం లేదని ఎంపీ బండి సంజయ్‌కి రైతులు మొరపెట్టుకున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అవినీతి బయట పెడతానన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అవినీతిని బయటపెడతానని మంత్రి పొన్నం అంటున్నారు కదా, వెంటనే విచారణ చేపట్టాలి, లేకపోతే పొన్నం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము కొట్లాడేది ప్రజాసమస్యలపై అని, లాఠీ దెబ్బలు కూడా తిన్నామని, మాపై కేసులు కూడా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ మెడలు వంచింది తామేనని అన్నారు. కానీ ఎలాంటి ఉద్యమాలు చేయని కాంగ్రెస్ పార్టీ అధికారం చెలాయిస్తోందని.. కానీ ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారన్నారు.
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంత మంది మహిళల అకౌంట్‌లో డబ్బులు వేశారు, ఎంత మంది అకౌంట్స్‌లో ఆసరా పెన్షన్లు ఇచ్చారు.. ఎంత మంది రైతుల అకౌంట్‌లలో రైతు భరోసా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎన్ని కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు లేకుండా కొనుగులు కేంద్రాలు ప్రారంభం చేశారని ఆయన ప్రశ్నలు గుప్పించారు. వీటి మీద మాట్లాడితే ప్రజలు సంతోషిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేసీఆర్, కేటీఆర్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లకు కేవలం బండి సంజయ్‌ను ఓడించాలనే ఒప్పందం ఉందని ఆరోపణ చేశారు. ముఖ్యమంత్రిని తిట్టినా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్ని మూసుకొని కూర్చున్నారు. .బండి సంజయ్‌ను మాత్రం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ చేసిన అభివృద్ధి వాళ్ళకి కనబడదు, వినబడదని ఎద్దేవా చేశారు.

# తొందరపాటు చర్యలొద్దు
## మే 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 12:-
ఏపీ ఇంటర్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫస్టియర్‌తో పాటు.. సెకండియర్ ఫలితాలను ఇంటర్‌బోర్డు కమిషనర్ సౌరబ్ గౌర్ విడుదల చేశారు. ఈ సారి దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు.. మొత్తం ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాసిన విద్యార్థులు 4,99,756 మంది కగా.. మొత్తం సెకెండ్ ఇయర్ పరీక్షలు రాసిన విద్యార్థులు 5,02,394మంది.. అయితే, ఫస్టియర్‌లో 3,10,875 మంది విద్యార్థులే అంటే 78 శాతం మంది.. సెకండియర్‌లో 3,06,528 మంది అంటే 67 శాతం ఉత్తీర్ణత సాధించారు.. ఇక, ఒకేషనల్ ఫస్టియర్‌లో 23,181 మంది విద్యార్థులు అంటే 60 శాతం ఉత్తీర్ణత.. సెకెండ్ ఇయర్‌లో 23,000 మంది పాస్ కావడంతో 71 శాతం ఉత్తీర్ణత సాధించారు.
ఈ సారి ఫలితాల్లో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.. ఫస్ట్ ఇయర్‌లో 84 శాతం, సెకెండియర్‌లో 90 శాతం ఉత్తీర్ణ సాధించారు ఇంటర్ విద్యార్థులు.. సెకెండ్ ప్లేస్ గుంటూరు జిల్లా.. ఫస్టియర్‌లో 81 శాతం, సెకండియర్‌లో 87 శాతం ఉత్తీర్ణులయ్యారు. థర్డ్ ప్లేస్ లో ఎన్టీఆర్ జిల్లా ఉండగా.. ఫస్టియర్‌లో 79 శాతం, సెకండియర్‌లో 87 శాతం ఉత్తీర్ణులయ్యారు. అయితే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా, సెకండియర్ ఫలితాల్లో చిత్తూరు జిల్లా చివరి స్థానంలో నిలిచాయి.ఇక, ఇంటర్ ఫలితాలను ప్రకటించిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్.. ఫెయిల్ అయ్యామని విద్యార్థుల బాధ పడొద్దు.. తొందరపాటు చర్యలకు పూనుకోవద్దు అని విజ్ఞప్తి చేశారు.. ఈ సారి కూడా బాలికల ఉత్తీర్ణత శాతం బాలుర కంటే ఎక్కువగా ఉందన్న ఆయన.. ఫెయిల్ అయిన స్టూడెంట్స్ తొందర పాటు చర్యలు వద్దు..




అంతేకాదు.. తల్లి తండ్రులు.. ఈ విషయంలో పిల్లలకు సపోర్ట్ చేయాలని సూచించారు.. ఫెయిల్ అయ్యారంటూ పిల్లలను అవమానించేవిధంగా మాట్లాడొద్దన్నారు. సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నాయి.. ఈ సారి బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.. ఇక, మే 24వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్

# రూటుమార్చిన కేటుగాళ్లు
## అమెజాన్ కొరియర్‌లో గంజాయి!

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- డ్రగ్స్ కట్టడికి పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. వారి కళ్లుగప్పి మరీ స్మగ్లింగ్ ముఠాలు మత్తు పదార్థాలను విక్రయిస్తూనే ఉన్నాయి. తాజాగా, అమెజాన్ కొరియర్ ద్వారా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. మేడ్చల్‌లో రెండు కిలోల గంజాయిను ఎస్ఓటీ పోలీసులు సీజ్ చేశారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన అమెజాన్ కొరియర్‌లో గంజాయి పంపినట్టు సమాచారం అందుకున్న పోలీసులు.. మాటువేసి పట్టుకున్నారు. అమెజాన్ పికప్‌బాయ్‌తో పాటు ఒడిశాకు చెందిన గంజాయి స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మేడ్చల్ పోలీసులు, ఎస్ఓటీ బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకులబావి చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను ప్రశ్నించిన పోలీసులు.. వారి బ్యాగులను పరిశీలించగా గంజాయి గుట్టురట్టయ్యింది. ఒడిశాలోని నౌపాడా ప్రాంతానికి చెందిన గిర్ధారి కొద్ది రోజుల ముందు తన స్వస్థలానికి వెళ్లి.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి రెండు కేజీల గంజాయిని కొనుగోలు చేశాడు. కిలోకి రూ.2,500 చొప్పున చెల్లించినట్న్లట విచారణలో తెలిసింది.గిద్దారి 2009 నుంచి హైదరాబాద్‌లోనీ వివిధ ప్రాంతాలలో ఉంటూ గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. అక్కడ నుంచి తీసుకొచ్చిన గంజాయిని లాల్ బజార్‌కు చెందిన తన స్నేహితుడు రోహిత్‌కు అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. కిలోకు రూ.10,000 ధరగా నిర్ణయించి, ఫోన్‌పే ద్వారా అడ్వాన్స్‌గా రూ.10,000 అందుకున్నాడు. మేడ్చల్ ప్రాంతంలోని రేకుల బావి చౌరస్తాలో రోహిత్‌కు గిర్ధారీ గంజాయి ప్యాకెట్లు అందజేస్తుండగా పోలీసుల ఎంట్రీ ఇవ్వడంతో నిందితులు పట్టుబడ్డారు. కేసు నమోదుచేసిన పోలీసులు ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు.




# మంత్రి సీతక్క కాన్వాయ్ ని తనిఖీ చేసిన పోలీసులు

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- మంత్రి సీతక్క కాన్వాయ్ ని తనిఖీ చేసిన పోలీసులు
ములుగు మండలం మల్లంపల్లి వద్ద మంత్రి సీతక్క కాన్వాయ్ ను పోలీసులు గురువారం తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్లంపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కొత్తగూడ మండలంలో గురువారం మంత్రి సీతక్క ఎన్నికల ప్రచారం నిర్వహించుకొని ములుగుకు వస్తుండగా ఈ తనిఖీలు నిర్వహించారు. కాగా, వారికి మంత్రి సీతక్క సహకరించారు.



# మద్యంపై మహిళల యుద్ధం
## బెల్ట్ షాపుల బెండు తీసిన స్థానికులు

ఆదిలాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- తలమడుగు మండలం పల్సి(బి ), కోసాయి గ్రామాల్లో బెల్ట్ షాపులు, కల్లు బట్టీలపై మహిళల దాడులు చేశారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కల్లు బట్టీలు, బెల్టు దుకాణాలపై విరుచుకు పడ్డారు. దొరికిన మద్యాన్ని దొరికినట్టు నేలపాలు చేసి ఉగ్రరూపం చూపించారు. అసలే కరువు కాలంతో పనులు లేక, తాగేందుకు నీళ్లు లేక జనం అవస్థలు పడుతున్నారు. అలాగే మరోవైపు పంటలు ఎండిపోతుంటే.. చేతిలో చిల్లిగవ్వ లేక పూడగడవని కష్టకాలం ఏర్పాడింది. ఇలాంటి సమయంలో గ్రామ యువకులను, పురుషులను మద్యానికి బానిసలుగా చేస్తున్నారంటూ ఆగ్రహావేశాలకు లోనయ్యారు మహిళలు. ఇలా చేయడం వల్ల తమ కుటుంబాలు మరింత అప్పుల ఊబిలో మునిగిపోయేలా బెల్ట్ షాపులు చేస్తున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారుఅక్రమ మద్యం దుకాణాలపై మూకుమ్మడి దాడులకు దిగారు మహిళలు. మద్యానికి బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న తమ గ్రామ యువతను కాపాడుకోవాలంటే అక్రమ మద్యం దుకాణాలపై దాడులకు దిగక తప్పదని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే గ్రామ మహిళలు ఈ చర్యలకు పాల్పడ్డారు. దాడులు చేసినా కూడా లెక్క చేయకుండా వ్యాపారాన్ని మళ్లీ యదావిధిగా కొనసాగిస్తామంటే ఈసారి బెల్ట్ షాపులు మాత్రమే కాదు వ్యాపారుల ఇళ్లపై సైతం దాడులు చేస్తామంటూ మహిళలు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా కల్లు బట్టీల నిర్వహకులపై తీవ్ర ఆవేశంతో విరుచుకుపడ్డారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
13 -04-2024

# వైసీపీ గెలిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి

**మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి**

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 12:- పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ పేట వీధి లో నుండి శుక్రవారం ఉదయం వైకాపా ఎన్నికల ప్రచారాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నిర్వహించారు. వారు ఇరువురు ఇంటింటికి తిరిగి గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటరు కచ్చితంగా మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు . మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రిగా అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని మరో ఐదు సంవత్సరాల అవకాశం ఇస్తే దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా వైయస్ జగన్ తీర్చిదిద్దుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో , సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి , సుధీకర్ రెడ్డి , ఖాదర్ భాష, కిషోర్, చంద్రమౌళి, , కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి గెలిస్తేనే నిరుద్యోగులకు ఉపాధి

**డాక్టర్ మా రెడ్డి రామిరెడ్డి**

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 12:- వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయినటువంటి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అయిన తన తండ్రికి పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని బీటెక్ రవి తనయుడు మా రెడ్డి రామిరెడ్డి ఓటర్లను కోరుతున్నారు. శు క్రవారం ఉదయం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయనతోపాటు ఆయన సోదరి మారెడ్డి డాక్టర్ సాహితీ రెడ్డి, రవితేజ రెడ్డిలు నగరిగుట్టలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటిని తిరుగుతూ ఇంతకాలం వైకాపా నాయకులు అభివృద్ధి అంటే నాలుగు రోడ్ల లనుకున్నారని నాలుగు రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్లేనా నా అని ప్రశ్నించారు. ఒకసారి బిటెక్ రవికి అవకాశం ఇస్తే పులివెందుల ప్రాంత అభివృద్ధిని చేసి చూపిస్తారని పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతంలో చెప్పుకోదగిన ఒక్క కర్మాగారం కూడా లేదని అందువల్లనే ఈ ప్రాంతంలో నిరుద్యోగులు అత్యధికంగా ఉన్నారన్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయి పులివెందుల ప్రాంతానికి చేసింది ఏమీ లేదని ఉన్న రోడ్లను సుందరీకరించారు అంతే కదా అని పేర్కొన్నారు. దీనిని అభివృద్ధి అంటే పొరపాటని ఉపాధి కల్పించి ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేయాలని కుటుంబం అభివృద్ధి చెందినప్పుడే ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, భాష, ఖాసిం వల్లి, లక్ష్మీదేవి, వీరమ్మ ,హరిప్రియ, రమీజా, కుమార్ తదితరులు పాల్గొన్నారు .



# వైసీపీ విజయానికి కృషి చేయాలి

మార్కాపురం మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు మార్కాపురం ఎమ్మెల్యే కందూరు నాగార్జునరెడ్డి.. ఈ సారి గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన బరిలోకి దిగుతోన్న విషయం తెలసిందే కాగా ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలంటూ ఆయన కాపులకు పిలుపునిచ్చారు.. గురువారం సాయంత్రం గిద్దలూరు టౌన్ రంగారెడ్డి పల్లెలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు బలిజ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బలిజ అత్మీయ సమావేశంలో పాల్గొన్నారు నాగార్జునరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీకి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఇక, ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు నాగార్జున రెడ్డి.. మరోసారి సేవ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మాట ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో బలిజ కుటుంబాలకు అండగా ఉంటా.. వారి వ్యాపారాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. వారికి ఎలాంటి సమస్యలు వచ్చినా అండగా ఉంటా.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి.. ఇక, ఈ కార్యక్రమంలో ముందుగా కాపు బలిజ ప్రముఖులు, సభ్యులు, నాగార్జున రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని, వారి సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డిని పలువురు బలిజ సంఘ సభ్యులు శాలువా, పూలమాలలతో సన్మానించారు.




# వెద్దాపురం లాజిస్టిక్ వాహనంలో తనిఖీలు
# అమ్మో ఏకంగా రూ.5.6 కోట్లు, కళ్లు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 12:- కాకినాడ జిల్లా పెద్దాపురంలో భఆరీగా బంగారం, వెండి పట్టుడింది. అనుమతి పత్రాలు లేకుండా వాహనంలో తరలిస్తుండగా ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని దర్గాసెంటర్‌లో వాహనాల తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం వెళుతున్న ఏపీ39టీజే3552 నంబరు బీవీసీ లాజిస్టిక్ వాహనాన్ని డీఎస్పీ కె.లతాకుమారి, పోలీసులుఆపారు. కంటైనర్ రవాణా వాహనం కావడంతో తెరిపించి పరిశీలించగా 8.116.89 కేజీల బంగారం, 46.900 కేజీల వెండి సామగ్రి ఉన్నట్లు గుర్తించారు. పెద్దాపురం రాజుగారివీధిలోని సామ్రాజ్య జ్యూయలర్స్ నుంచి వీటిని తీసుకొని విశాఖపట్నం తరలిస్తున్నట్లు డ్రైవరు శ్రీరామచంద్రమూర్తి, సంబంధిత సిబ్బంది పోలీసులకు చెప్పారు.ఆ బంగారం, వెండికి సంబంధించి తమ దగ్గర అన్ని పత్రాలు ఉన్నాయని వారు చెప్పినా కోడ్ అమల్లో ఉన్న సమయంలో రవాణాకు అవసరమైన అనుమతి పత్రాలు లేవని గుర్తించిన పోలీసులు రూ.5.60 కోట్ల బంగారం, వెండి వస్తువులతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్-2 అధికారి శివరామకృష్ణకు అప్పగించినట్లు పెద్దాపురం నియోజకవర్గం ఈఆర్వో సీతామారావు తెలిపారు. బంగారం, వెండి రవాణాకు అవసరమైన అనుమతి పత్రాలు తీసుకుని తమకు చూపిస్తే వాహనంతో పాటు బంగారం, వెండిని తిరిగి అప్పగిస్తామని చెబుతున్నారు.మరోవైపు విజయనగరం జిల్లా రాజాం మండలం జీసీపల్లి వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో విజయనగరానికి చెందిన హెూల్‌సేల్ వ్యాపారి వద్ద రూ.5.40 లక్షల విలువైన 7.948 కిలోల వెండిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటిని ప్రత్యేక బ్యాగులో ఉంచి బైక్‌పై తీసుకొస్తుండగా పట్టుకున్నారు. ఇందులో వెండి గంటలు, భరిణిలు, ప్లేట్లు, ఇతర వస్తువులు సుమారు 220 ఉన్నట్లు గుర్తించారు. రాజాం పట్టణంలోని జ్యూయలరీ షాపులకు వీటిని సరఫరా చేసేందుకు తీసుకొస్తున్నట్లు వ్యాపారి చెబుతున్నారని.. అయితే ఇందులో వాస్తవాలు గుర్తించేందుకు జిల్లా కమిటీకి నివేదించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై లోతుగా విచారణ చేయాల్సి ఉందని, బిల్లులు చూపెడుతున్నందున ఇంకా కేసు నమోదు చేయలేదన్నారు. దీనిపై జిల్లా కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.




# పెను విషాదం కన్నబిడ్డలకు విషమిచ్చి చంపి, చెట్టుకు ఉరేసుకుని దంపతులు ఆత్మహత్య

మహబూబ్‌బాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఏ కష్టమొచ్చింది ఏమో అభంశుభం తెలియని తమ పిల్లలను హత్యచేసిన దంపతులు తాము కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. కన్నబిడ్డలకు విషమిచ్చి పరారైన తల్లిదండ్రులు అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకున్నారు. అత్యంత విషాదకర ఈ ఘటన మహబూబ్‌బాద్ జిల్లాలో చోటుచేసుకుంది. రెండు రోజుల కిందట జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్తే గార్ల మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన కందగట్ల అనిల్, అతడి భార్య దేవి తమ పిల్లలకు విషమిచ్చి చంపేశారు.కొద్దిరోజుల కిందట ఇద్దరు కూతుళ్లకు విషం ఇచ్చి చంపి పరారైన కందగట్ల అనిల్, దేవి దంపతులు గార్ల మండల శివారు అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు కుళ్లిపోయిన స్థితిలో చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలను స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు అక్కడకు చేరుకున్న పోలీసులు కొద్ది రోజులుగా పరారీలో ఉన్న అనిల్, దేవీలుగా గుర్తించారు. అభంశుభం తెలియని తమ పిల్లలు లాస్య (2), లోహిత (2 నెలల) పాపకు విషమిచ్చిన తర్వాత భార్యాభర్తలు కనిపించకుండా పోయారు. చివరకూ విగతజీవులుగా మారారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.అయితే, దంపతులే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారా? లేక ఎవరైనా హత్యచేశారా? అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. చెట్లకు వేలాడుతున్న మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం తరలించారు.



# శ్రీ రామ నవమి శోభాయాత్రకు ఏర్పాట్లు
# ఈ రూల్స్ పాటించాల్సిందే సీపీ ఆదేశాలు

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- శ్రీ రామ నవమి శోభ యాత్ర దృష్ట్యా మంగళ్ హాట్?లో అన్ని ప్రభుత్వ విభాగాలతో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.. పోలీసుల అధికారులు, జిహెచ్ఎంసీ, విద్యుత్, వాటర్‌వర్క్స్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శోభాయాత్ర నిర్వాహకులకు పలు సూచనలు చేసారు పోలీసులు. శ్రీరామనవమి శోభాయాత్ర ఈనెల 17న సీతారాం భాగ్ నుండి ప్రారంభమవుతుంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా రాత్రి 10 లోపు శోభాయాత్ర పూర్తి చేయాలి అని కోరుతున్నారు పోలీసులు. కళ్యాణం 10 గంటల సమయానికి పూర్తి చేసి శోభాయాత్ర ప్రారంభం చేస్తే త్వరగా పూర్తి చేయొచ్చు అని సూచించారు. ఈ సందర్భంగా విగ్రహాల ఊరేగింపుకు పెద్ద టస్కర్ వాహనాలు వినియోగించొద్దు అని సూచించారుశోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనలో ఇతర వర్గాలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా ప్రసాదాల వితరణ కేంద్రాలు వల్ల కూడా శోభాయాత్ర ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుంది కావున ప్రసాదాల వితరణ కేంద్రాలు జిగ్జాగ్ ఏరియాలో పెట్టుకోవాలని సూచించారు. ఊరేగింపుకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా డయాస్?లు వేసుకోవాలన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలానే భక్తులు సహకరించాలి అని పోలీసులు చెప్తున్నారు. శ్రీరాముడి శోభాయాత్రలో పొలిటికల్ స్పీచ్ ఉండకూడదు అని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు ప్రదర్శించకూడదన్నారు. శోభాయాత్రలో వాహనాల సంఖ్య తక్కువగా ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొత్తం 6.8 కిలోమీటర్ల వరకు శోభాయాత్ర జరుగుతుందన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొనే వారే ట్రాఫిక్?కు అంతరాయం కలిగిస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశంలోనే వాహనాల పార్కింగ్ చేయాలని సూచించారు సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి. విజయవంతంగా శ్రీ రామ నవమి శోభయాత్ర జరుపుకోవాలన్నారు.




# దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలి

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 12:- దేశానికి సంబంధించిన ఎన్నికలు వచ్చేనెల జరగనున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి తెలిపారు. ఇవి దేశానికి ఎవరు ప్రధాని కావాలి, ఎవరు పరిపాలించాలి అని నిర్ణయించే ఎన్నికలని ఆయన వెల్లడించారు. మన దేశ, మన పిల్లల భవిష్యత్తు కోసం మోడీ లాంటి నేత కావాలన్నారు. ఆయన సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కరోనా నుంచి మనల్ని ఆదుకున్నారు మోడీ.. ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తామని మోడీ చెప్పారన్నారు. పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తుంది మోడీనేనని ఆయన అన్నారు. పొదుపు సంఘాలకు డిపాజిట్లు లేకుండా 20 లక్షల లోన్లు ఇస్తున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.మోడీ వచ్చారు కాబట్టి అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగిందన్నారు. 500 వందల ఏళ్లుగా రాముడు గుడిసెలోనే ఉన్నాడని.. స్వాత్యంత్రం వచ్చాక కూడా ఎవరు రాముడి గుడిని కట్టలేదన్నారు. మోడీ లేకపోతే దేశంలో అవినీతి, మజ్లిస్ గుండాయిజం, అరాచకాలు పెరుగుతాయని ఆయన అన్నారు. దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలన్నారు. గెలిపించాలని మిమ్మల్ని అందరిని కోరుతున్నామని ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13 -04-2024

# ఫ్యామిలీ వీసాను మరింత కఠినతరం


వార్షిక వేతనం 29,000 గ్రేట్ బ్రిటన్ పౌండ్ (జీబీపీ)లు ఉండాలని యూకే ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో ఈ పరిమితి 18,600 జీబీపీలుగా ఉండగా.. ప్రస్తుతం దాన్ని 55 శాతం మేర పెంచారు.




అంతేకాదు, వచ్చే ఏడాది నుంచి వృత్తి నిపుణుల వీసా నిబంధనలతో సమానంగా ఫ్యామిలీ వీసాల కోసం వేతన పరిమితిని 38,700 పౌండ్లకు పెంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. నిబంధనలపై యూకే హోం మంత్రి జేమ్స్ క్లేవర్లీ మాట్లాడుతూ... 'బ్రిటన్‌లోకి వలసలు విపరీతంగా పెరుగుతున్న వేళ ఇంతకంటే సులభమైన పరిష్కారం మాకు కన్పించలేదు.. చట్టపరమైన వలసలతో యూకేలోని పన్ను చెల్లింపుదారులపై భారం పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని చెప్పారు. ఉపాధి వీసా నిబంధనలను కఠినతరం చేస్తూ గతేడాది డిసెంబరులోనే హౌస్ ఆఫ్ కామన్స్‌లో సునాక్ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. కుటుంబ వీసా కోసం వేతన పరిమితిని 38,700 డాలర్లకు పెంచాలని ఈ బిల్లులో నిర్ణయించారు. అయితే, దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో సునాక్ ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గింది. రెండు దశల్లో ఈ పెంపును అమలు చేస్తామని వెల్లడించింది. తాజా నిబంధనలతో ప్రస్తుత వలసల్లో 3 లక్షల మంది వరకూ తగ్గుతారని మంత్రి క్లేవర్లీ అప్పట్లో వెల్లడించారు. కాగా.. తాజా నిబంధనల ప్రభావం భారతీయులపైనే అధికంగా పడనుంది. 'మే 2023లో స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం చేస్తూ చేపట్టిన చర్యలు, ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలోని ప్రధాన సంస్కరణల ప్యాకేజీని ప్రకటించిన వారాల్లోనే అమలు చేయాలన్న తన నిబద్ధతను హోం సెక్రటరీ చాటుకోవడంతో ఈ మార్పు వచ్చింది'అని యూకే ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఇమ్మిగ్రేషన్ అనేది ఈ ఏడాది సాధారణ ఎన్నికలకు ముందు జరిగిన కీలక అంశాల్లో ఒకటి. వచ్చే ఎన్నికల్లో సునక్ పార్టీ భారీ ఓటమిని ఎదుర్కొంటున్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. కొత్త నిబంధనలు "అస్థిరమైన, విపరీతమైన వలసల స్థాయిలను తగ్గించి, ఇక్కడికి వచ్చేవారు పన్ను చెల్లింపుదారులపై భారం పడకుండా చూసేందుకు ఈ చర్యలు తీసుకున్నారు.

# జనసేనకు బకెట్ గుర్తు టెన్షన్

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఎన్నికల ప్రచార పర్వంలో జనసేన దూసుకుపోతోంది. టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి జనసేనాని పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ, బీజేపీ శ్రేణులతో కలిసి జనసేన శ్రేణులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ ఒక విషయం ఆ పార్టీని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అదే బకెట్ గుర్తు. కామన్ సింబల్స్ లో ఎన్నికల సంఘం బకెట్ గుర్తును కూడా కేటాయించింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన నేతల పేర్లతో ఉన్న వారు బకెట్ సింబల్ తో ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. బకెట్ గుర్తు అచ్చం జనసేన గుర్తు గాజు గ్లాసును పోలి ఉంది.



నవరంగ్ కాంగ్రెస్ అనే ఓ పార్టీ బకెట్ సింబల్ తో తన అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. పిఠాపురంలో కె. పవన్ కల్యాణ్, తెనాలిలో ఎన్. మనోహర్, మచిలీపట్నం ఎంబీ అభ్యర్థిగా బాలశౌరి అనే అభ్యర్థులను బరిలోకి దించింది. జనసేనకు ఓటు వేసే ఓటర్లు ఈ గుర్తుల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యే అవకాశం ఉందని జనసేన నేతలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ కారు గుర్తును పోలిన సింబల్స్ ఆ పార్టీని ఇబ్బందికి గురి చేసిన సంగతి తెలిసిందే.

# బలిజ సోదరులకు సముచిత న్యాయం చేసిన నాయకుడు సీఎం జగన్

**-జగనన్న శ్రీకృష్ణదేవరాయ ఆశయాలను నెరవేస్తున్నారు**

**-బలిజ సోదరులకు ఎప్పటికీ వైసీపీ అండగా ఉంటుంది**

**-బలిజ సోదరులతో ఏర్పాటు చేసిన**


పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 12:- శ్రీకృష్ణదేవరాయల నెరవేరుస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్న జిల్లా పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గం స్థాయి బలిజ సోదరులకు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సమావేశానికి హాజరైన ఎంపీ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు అంటే గుర్తు వచ్చేది ఆలయాలు, నీటి నిల్వలకు సంబంధించి ఆయన చేసిన పనులు గుర్తు వస్తాయని అన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన ఆయన ఆశయాలు నెరవేర్చారని. అంతేకాకుండా పులివెందుల పట్నంలో విద్యాభివృద్ధికి సంబంధించి పాలెం దొరస్వామి నాయుడు ఎంత స్థలాన్ని కేటాయించారని అక్కడ ఒక స్కూల్ కాలేజీ కూడా ఏర్పాటు చేశారని. గత ప్రభుత్వాలు అక్కడ కావాల్సిన వస్తువులు సమకూర్చలేకపోయాయని కానీ జగనన్న ప్రభుత్వం వస్తానే ఆ పాఠశాలను ఒక మోడల్ స్కూల్ గా జగనన్న చేశారని, అంతేకాకుండా విద్యాభివృద్ధి పెద్దపెట్టవేసి ప్రతి ప్రభుత్వ పాఠశాలను దిశా దశ మార్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, నాపై ఎన్నో కుట్రలు పన్నుతున్నారని, కానీ నేను ఏ తప్పు చేయనని అన్నారు. జగనన్న ఎదిరించలేక, కూటమితో పార్టీలన్నీ ఒకటే అబద్దానికి రంగులు పూసి విమర్శలు చేస్తున్నారని అన్నారు. బలిజ కాపు సోదరులకు జగనన్న ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని, ఇప్పటి కూడా ఈ రాబోయే ఎన్నికల్లో బలిజ సోదరులకు 31ఎమ్మెల్యే స్థానాలను, ఎంపీ కి ఐదు స్థానాలను ఇచ్చిన ఘనత జగన్ అన్నదేనని, కానీ ఈ కూటమి మాత్రం వీరికి ఎమ్మెల్యే స్థానాన్ని 23, ఎంపీ స్థానాలను మూడు మాత్రమే ఇచ్చిందని అంటే బలిజ సోదరులపైన ఎంత నిబద్ధతగా సీఎం జగనన్న పని చేస్తున్నారు అనేది



తెలిసిపోతుందన్నారు. మళ్లీ అదే కూటమి ఎన్నో హామీలు ఇస్తూ వస్తున్నారని ఈసారి ప్రజలు నమ్మబోరని ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడికి ప్రజలు పట్టం కడతారని ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడే ఏకైక నాయకుడు సీఎం జగనన్న అని అన్నారు. కూటమి పార్టీ ఓట్ బ్యాంకింగ్ రాజకీయాలు చేస్తున్నారని. ప్రజల జాగ్రత్తగా ఉండాలని, మాటకు కట్టుబడే వైసిపి పార్టీకే ప్రజలు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఇంతకు మునుపు శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల ఇంచార్జ్ వైయస్ మధు లు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ రంగనాథ స్వామి గుడి చైర్మన్ వెంకటసుబ్బయ్య, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సోపాల వీర, మురళి, తోటం శెట్టి హరికృష్ణ, కౌన్సిలర్ శైలజ, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్, కౌన్సిలర్ జేఏసీ ఇన్చార్జ్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# సీన్ రివర్స్ రాజీనామా చేసి టీడీపీలో చేరిన 40 మంది వాలంటీర్లు

**నెల్లూరు మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఏపీ ఎన్నికల ప్రచారంలో వాలంటీర్ల పేరు మారుమోగుతోంది. ఎన్నికల ముందు నుంచి కూడా రాజకీయం వాలంటీర్ల చుట్టూనే తిరిగింది. వాలంటీర్లే మన సైన్యం అని సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా బహిరంగంగానే వ్యాఖ్యానించారు. దీంతో, ఎన్నికల విధులకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో, ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనరాదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పలువురు వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి వైసీపీ ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా సీన్ రివర్స్ అయింది. భారీ సంఖ్యలో వాలంటీర్లు టీడీపీలో చేరడం ఆసక్తికరంగా మారింది. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడువలూరు మండలంలో 40 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరంతా టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. చంద్రబాబుపై నమ్మకంతోనే టీడీపీలో చేరామని వారు చెప్పారు.**



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ జి కృష్ణ కాంత్

కర్నూలు మన జనప్రగతి ఏప్రిల్ 12:- రాబోవు ఎన్నికల నేపథ్యంలోఎక్కడ సమస్యలు తెలతెకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తెలిపారు శుక్రవారం ఆయన కర్నూలు జిల్లాలోని గుర్తించిన సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. భద్రత ఏర్పాట్ల పై పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశామన్నారు. ప్రశాంత



ఎన్నికలే లక్ష్యంగా మా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఓర్వకల్లు మండలంలోని అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన పాలకొలను గ్రామాన్ని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన నన్నూరు గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు రూరల్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఓర్వకల్లు ఎస్సై రాజా రెడ్డి, ఎలక్టోరల్ ఆఫీసర్ మురళీ, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

# టిడిపిని గెలిపించండి

**పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 12:- టిడిపిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పట్టణంలోని రాజారెడ్డి కాలనీలో టిడిపి సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు ఉన్నాయా వాటిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కావున మీరు వచ్చే ఎన్నికలలో టిడిపికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు టిడిపి ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో రామరాజ్యం వస్తుందని అప్పుడు ప్రజలకు అన్ని అవసరాలను తీర్చుకునేందుకు మరియు నిత్యవసరం వస్తువులు రేట్లు తగ్గుముఖం పడతాయని అప్పుడు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు కావున వచ్చే ఎన్నికలలో టిడిపికి మీ అమూల్యమైన ఓటు వేసి బీటెక్ రవి మరియు ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు**



# రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య యువ కార్యదర్శి పై దాడి అమానుషం

పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 12:- అంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర యువ కార్యదర్శి మరియు కర్నూలు 51వార్డు వైసిపి ఇన్చార్జి , కృష్ణ కాంత్ శర్మ గురువారం ఇంతియాజ్ తరుపున ప్రచారం చేస్తుండగా అదే పార్టీకి చెందిన నాయకుడు దాడి చెయ్యడం హేయమైన చర్య అని దాడిని అంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యన్ వి రామరాజు , సంయుక్త కార్యదర్శి యం కె నాగరాజు రావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గత కొద్ది కాలంగా 200 మంది బ్రాహ్మణులు పై దాడులు జరిగాయి అని కాబట్టి బ్రాహ్మణ సంఘాలు వీటిని ప్రతిఘటించాలని నాయకులు దీనిపై స్పందించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సర్ దేశాయ్ క్రిష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు కరణం వసంత కూమార్, ఏబీఎన్. విశ్వం, మైనంపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
13 -04-2024

# న్యాయం ఒక వైపు - అన్యాయం మరోక వైపు ప్రజలారా మీరు ఎటువైపు?

## కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి

పులివెందుల/ వేంపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 12:- నేడు జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో న్యాయం ఒకవైపు-అధర్మం మరోక వైపు ఉందని,నేను ధర్మం వైపు పోరాటం చేస్తుంటే,అధర్మం పక్షాన డబ్బు,అధికారంతో హంతకుడు అయినటువంటి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఉన్నారని,ప్రజలారా మీరు ఎటువైపు ఉంటారో ఆలోచన చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు,కడప ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం వేంపల్లిలో బస్సు యాత్ర నిర్వహించిన వైఎస్ షర్మిల రెడ్డికి మద్దతుగా డాక్టర్ సునీత రెడ్డి కూడా పాల్గొన్నారు. అందులో భాగంగా వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి,వైయస్ వివేకానంద రెడ్డిలు ఈ గడ్డపై జన్మించిన వారని,వారు మీ బిడ్డలని,వారి కడుపున జన్మించిన మేము కూడా మీ ఇంటి బిడ్డలం అన్నారు.వైఎస్ఆర్ కి ఈ గడ్డ అంటే ఎంతో మక్కువ,ప్రేమ అని బ్రతికినంత కాలం ఇక్కడ ప్రజల కోసమే బ్రతికాడని,చనిపోయాక కూడా ఇక్కడే నిద్రిస్తున్నాడు అన్నారు.అలాగే వైయస్సార్ బ్రతికినంత కాలం ఇక్కడ ప్రజలకు సేవ చేశాడనీ,వివేకా సైతం ప్రజలకు పనికి వచ్చిన మనిషి అనడంలో ఎటువంటి సందేశం లేదని,వైఎస్ఆర్,వివేకా ఇద్దరు వెళ్ళిపోయారని,ఇలాంటి నేతలు మళ్ళీ బూతద్దం పెట్టీ చూసినా కనపడరన్నారు. వివేకా ను కిరాతకంగా నరికి చంపారనీ,ఆయన గొడ్డలి పోట్ల కు బలయ్యాడన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అయితే వివేకా చనిపోయి ఐదు సంవత్సరాలు దాటినా ఇవ్వాల్టి వరకు హంతకులకు శిక్ష పడలేదనీ వివేకా ఆత్మ ఇవ్వాల్టికి ఘోషిస్తుందన్నారు. హత్య చేయించింది ఎంపీ అవినాష్ రెడ్డి అని సి.బి.ఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) చెప్పడంతో పాటు హత్యకు కారణాలను ఆధారాలతో చూపించిందన్నారు. ఆ హత్యకు సంబంధించినటువంటి లావాదేవీలు మరియు ఫోన్ రికార్డులు అన్ని ఉన్నాయని సి.బి.ఐ చెప్పిందని,అయినా ఇవ్వాల్టి వరకు హంతకులకు శిక్ష పడలేదన్నారు. ఈ శిక్ష అమలు కాకుండా ఉండటానికి ముఖ్య కారణం స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని,రాష్ట్రాన్ని రక్షించవలసిన ముఖ్యమంత్రి హంతకులను కాపాడుతున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని దోషులను కాపాడుతున్నారు. సొంత చిన్నాన్నను చంపిన దోషులను రక్షించడానికా జగన్ కు రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చిందన్నారు. ఒక్క రోజు కూడా





అవినాష్ రెడ్డి జైలు కి వెళ్లకపోగా,అవినాష్ రెడ్డి దర్జాగా బయట తిరుగుతున్నాడనీ,ఈ అన్యాయం తట్టుకోలేకనే వైఎస్ఆర్ బిడ్డ అధర్మాన్ని ఎదురించేందుకు కడప ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డానని,అవినాష్ రెడ్డికి ఢీకొట్టడానికి సిద్ధమయ్యానన్నారు. ఒకవైపు వైఎస్ఆర్ బిడ్డ మరోవైపు హత్యలు చేసిన అవినాష్ రెడ్డి,ఒకవైపు న్యాయం ఆ వైపు అధర్మం అని,ప్రజలు న్యాయాన్ని గెలిపిస్తారా? అన్యాయాన్ని ఎదురిస్తారా? అని,నేను వైఎస్ఆర్ బిడ్డను చూస్తూ చూస్తూ అన్యాయాన్ని సహించ లేక పోయా అందుకే ఈ పోటీలో నిలబడ్డానన్నారు. అంతేకాకుండా వైయస్సార్ ఒక పులి అని ఆ పులి కడుపున పులే పుడుతుందని,అన్యాయాన్ని సహించబోదని,న్యాయం పక్షానే ఎప్పటికీ అడుగులు వేస్తానని ప్రజలు గమనించాలన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ యన్.తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి,వేలూరు శ్రీనివాసులు రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మరియు ప్రజలు పాల్గొన్నారు.

# క్రెడిబులిటీ అంటే అర్థం తెలియని నేత చంద్రబాబు.

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 12:- టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి క్రెడిబులిటీ అంటే అర్థం తెలియని నాయకుడు చంద్రబాబు అని దుయ్యబట్టిన ఆయన వాలంటీర్లు ఒక్కటే కాదు ఏ విషయంలోనైనా యూ టర్న్ తీసుకోవడంలో ఆయన దిట్ట అని వ్యాఖ్యానించారు వాలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా దత్తపుత్రుడితో కలిసి తప్పుడు ప్రచారం చేశారు పెన్షన్లు అడ్డుకోవడంతో ప్రజలలో తిరుగుబాటు వచ్చేసరికి భయపడిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇప్పుడు మాట మార్చారు అని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.
ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం వైసీపీ ప్రభుత్వంలోనే సాధ్యం అన్నారు వైవీ సుబ్బారెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై దుష్ప్రచారం జరుగుతోంది 2014లో కూటమి అధికారంలోకి వచ్చిన కారణంగా రాష్ట్రం అధోగతి పాలైందన్నారు ఇప్పుడు మళ్లీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) %--% తెలుగుదేశం పార్టీ (టీడీపీ) %--% జనసేన పార్టీలు ప్రజల ముందు మాయమాటలు చెబుతున్నాయని ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాలు విమర్శలను ప్రజల ముందు ఎండగట్టాల్సిన బాధ్యతను కార్యకర్తలు విస్తృతం చేయాలని వైసీపీ



కార్యకర్తలకు పిలుపునిచ్చారు వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి. విశాఖపట్నం పీఎం పాలెంలో వైసీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన వైవీ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా చంద్రబాబుపై హాట్ కామెంట్లు చేశారు

# మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు పరచాలి

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 12 :- మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని తక్షణమే రద్దు పరచాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది.
వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామంలో రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా ఖండించింది.
ఎన్నికల సందర్భంగా బిజెపి ప్రభుత్వానికి బిజెపిని అనుసరిస్తూ పోతున్నటువంటి పార్టీలకి అదేవిధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వానికి ఏపీ రైతు సంఘం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రైతు మోటార్లకు మీటర్లు పెట్టమని స్పష్టమైన ఎన్నికల హామీ మేనిఫెస్టోలో పెట్టాలన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాల్ని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే రద్దు చేస్తామని బ హిరంగా ప్రకటించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. గ్రామాల్లో ఎన్నికల ప్రచార సందర్భంగా వైసిపి టిడిపి,జనసేన పార్టీలు కలిసి మన రాష్ట్ర రైతాంగాన్ని దేశ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని రైతు సంఘం ఆరోపించింది. రైతు మోటార్లకు మీటర్ల పెట్టమని మేనిఫెస్టోలో ప్రకటన చేసి క్షేత్ర స్థాయిలో ప్రచారం చేసుకోవాలన్నారు లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని .ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం మధుసూదన్,రైతు సంఘం నాయకులు రంగారెడ్డి జ్ఞానమూర్తి మురళి వీరాంజనేయులు రవికుమార్ సీనప్ప వెంకటేశులు వినోద్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్

కూకట్ పల్లి మన జనప్రగతి ఏప్రిల్ 12:- కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపులేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్, అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్, గంధం రాజు, అనిల్ రెడ్డి, ప్రసన్న కుమార్, నరసింహ, లక్ష్మణ్, రజిత, జోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# శివచంద్రారెడ్డి ని ప్రజా క్షేత్రం లోనే ఓడిస్తాం

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మన జన ప్రగతి ఏప్రిల్ 12, శివచంద్రారెడ్డి ని ప్రజా క్షేత్రం లోనే ఓడిస్తామని ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శివచంద్రారెడ్డి ని కేవలం ప్రజా క్షేత్రంలోనే ఓడిస్తామని, ప్రజల మద్దతు వైసీపీ కే అని తెలియజేస్తామని వివరించారు. తాను వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కానపల్లె గ్రామంలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి మద్దతు అనూహ్యమని తెలిపారు. కానపల్లె ప్రజలు స్వయంగా తాము కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ని పార్టీ మరకూడదని తెలిపామని, ఆయన తమ మాట వినకుండ టిడిపి లోకి వెళ్లారని చెప్పారని, ప్రస్తుతం వారిని వైసీపీ కి మద్దతు తెలపరాదని, తమ ప్రచారంలో పాల్గొనరాదని, టిడిపి అధికారంలోకి వచ్చాక తెలుస్తుందని చెప్పడం సరి కాదన్నారు. కానీ కానపల్లె ప్రజలు జగన్ పాలనపై నమ్మకంతో వైసీపీ వైపు నిలవడం ఆనందకరమన్నారు. జూన్ 4 ప్రజలు తిరిగి వైసీపీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మాజీ ఎంపిపి మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించండి

ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 12:- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కోడలు నంద్యాల మీనా, కుమార్తెలు మెట్టుపల్లె అనురాధ, వెన్నపూస అరుణమ్మ పిలుపునిచ్చారు. శు క్రవారం వారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డ్ నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు సంబంధించి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, పెన్షన్ పెంపు, తదితర పథకాలను తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేశ్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శివ కల్యాణి, తెదేపా పట్టణ అధ్యక్షురాలు బోగాల లక్ష్మి నారాయణమ్మ, లక్ష్మి, అలవేలు, శైలజ, అంజనమ్మ, భానుమతి, భారతి, స్థానిక నాయకులు మార్తల గురివి రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, జయరామ్ కృష్ణారెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యులు ప్రకాష్, కార్తిక్, మండాది గురెడ్డి, పూల తోట చెన్నారెడ్డి, కొత్తపేట సన్నా, ఉదయ్, శేఖర్, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
13 -04-2024

# వేముల మండలంలో జోరుగా కొనసాగుతున్న టిడిపి ఎన్నికల ప్రచారం

వేముల మన జనప్రగతి ఏప్రిల్ 12:-
వేముల మండలంలో టిడిపి ఎన్నికల ప్రచారాన్ని టిడిపి నాయకులు జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారణలో భాగంగా తెలుగుదేశం పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి టిడిపిని గెలిపించాలని పులివెందుల టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుడు జోగిరెడ్డి,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి,బి.టెక్ రవి కుమారుడు రామ్ రెడ్డి లు అన్నారు.శుక్రవారం వి.కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా



ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.టెక్ రవికి,ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపిని గెలిపించాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సహాయం,తల్లికి వందనం ద్వారా ప్రతి ఏటా 15 వేల రూపాయలు,మూడు సిలిండర్లు ఉచితం,ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం,మరియు అన్నదాత పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం,ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు,రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు 20 లక్షల మందికి ప్రతినెల 3000 నిరుద్యోగ భృతితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం,రాష్ట్రంలో అడుగు బలహీన వర్గాలకు అయినటువంటి బీసీలకు రక్షణ చట్టం,పేదల ఆదాయం రెట్టింపు చేసేందుకు స్వయం పరిపాలన,ప్రతి అవ్వ తాతకు నెల నెల 4000 వేల రూపాయలు పెన్షన్ అందిస్తామని అన్నారు..కావున మే నెల 13న జరిగే ఓటింగ్లో ప్రతి ఒక్కరూ పాల్గొని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య,చిన్న అంకిరెడ్డి,మండల క్లస్టర్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి,కొత్తపల్లె రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో బిసిల ఐక్యత చాటాలి టిడిపి నాయకులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 12:-
రానున్న ఎన్నికలలో బిసిలు ఐక్యతను చాటాలని టిడిపి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పిఎన్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో బిసిలకు ఒరిగేదేమీ లేదన్నారు. బిసి కార్పోరేషన్లను నిర్వీర్యం చేయడంతో పాటు, బిసి కార్పోరేషన్ల నిధులను దారి మళ్లించారని విమర్శించారు. మొదటి నుండి బిసిలకు వెన్నుదన్నుగా వున్న తెలుగుదేశం పార్టీకి బిసిలు మద్దతుగా నిలవాలన్నారు. బిసి లంతా ఏకత్రాటి పైకి వచ్చి ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ని, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ని సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి



గెలిపించాలని కోరారు

# కోదండరాముని కళ్యాణానికి విస్తృత ఏర్పాట్లు

ఒంటిమిట్ట మన జనప్రగతి ఎప్రిల్ 12 :- ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటిస్తూ ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండరామ బ్రాహమోత్సవాలు, కళ్యాణ మహోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో టీటీడీ ఈఓ ఏ.వి. ధర్మారెడ్డి, జేసి గణేష్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్ లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి



బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున భారీ భక్తజన సందోహం రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

# వివేకాను ఎవరు చంపారో పులివెందులకు రండి తేల్చుకుందాం

## వైసిపి అల్లరి మూగలతో వైఎస్ షర్మిల

లింగాల మన జనప్రగతి ఏప్రిల్ 12:-
లింగాలలో పీసీసీ అధ్యక్షురాలు, కడప కాంగ్రెస్ అభ్యర్థి షర్మిల ఎన్నికల ప్రచారంలో వైకాపా నేతలు గొడవకు దిగారు జగను అనుకూలంగా వైకాపా జెండాలు పట్టుకొని నినాదాలు చేశారు. ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలు సైతం నినాదాలు చేయడంతో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు స్పందించి అల్లరి మూకలను చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది.



షర్మిల మాట్లాడుతూ అవినాష్ రెడ్డి కి ఓడిపోతాననే భయం పట్టుకుంది. అందుకే మా పర్యటనలు అడ్డుకుంటున్నారు. జెండాలు తొలగిస్తున్నారు. మీరు ఎంతైనా అరుచుకోండి.
మాకేం అభ్యంతరం లేదు నేను ఒకప్పుడు జగన్కి చెల్లెలు కాదు బిడ్డను ఆయన సీఎం అయ్యాక జగన్తో నాకు పరిచయం లేదు. ఫర్వాలేదు ఆయన ఇష్టం. బాబాయిని చంపిన వాళ్లను పక్కన పెట్టుకున్నాడు. మళ్లీ వాళ్లకే టికెట్ ఇచ్చారు. ఇది ఒక కుటుంబం విషయం కాదు ప్రజా నాయకు వివేకా హత్య విషయం. అవినాష్ అంటే మాకు ఇదివరకు కోపం లేదు. కానీ, అతడు హంతకుడని సీబీఐ తేల్చింది అన్ని ఆధారాలు బయటపెట్టింది.
హత్య చేసిన అతన్ని జగన్ కాపాడుతున్నారు. శిక్ష పడకుండా అడ్డుపడుతున్నారు.
హంతకులకు జగన్ అండగా నిలబడినందుకే కడప ఎంపీగా పోటీ చేస్తున్నా. హంతకులు మరోసారి చట్టసభల్లోకి వెళ్లొద్దనే ఈ నిర్ణయం. న్యాయం, ధర్మం ఒకవైపు..
అన్యాయం, హంతకులు ఒక వైపు. అల్లరి చేసే వాళ్లు పులివెందులకు రండి.. పూల అంగళ్ల వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం. వైఎస్ఆర్ లెక్క సేవ చేస్తా.. మీ గొంతు ఢిల్లీ దాకా వినిపిస్తా" అని షర్మిల తెలిపారు.

# రాయల చెరువులో ఎన్నికల ప్రచారం

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 12 :- మండలం రాయల్ చెరువులో తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి ,జనసేన ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు మెయిన్ రోడ్డు, పాత గ్రామీణ బ్యాంకు వీధులలోఎన్నికల ప్రచారం నిర్వహించారు, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు ఆయన కోరారు ప్రజల బాగోగులు తెలుసుకుంటూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాదాల అనిల్ కుమార్, పరిమి చరణ్, శోభన్ బాబు, జాఫర్, రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి,మాజీ ఎంపిటిసి దడియాల ఆది, తిరంపురం నీలకంఠ, సెల్ పాయింట్ చాంద్ బాషా, మాయ కుంట్ల నారాయణస్వామి,



ఫిరోజ్ బాషా అలవకొండా చందు, మహిళా కార్యకర్తలు అనిత, అరుణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్దేహాళ్ నుంచి ఉంతకల్లుకు భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 12 :-
బైక్ ర్యాలీలో పార్టీ ముఖ్యనేతలు,కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి పాల్గొన్న రాయదుర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మెట్టు గోవింద రెడ్డి,అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ,అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ,ఎమ్మెల్సీ మంగమ్మ,ఏడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ పామిడి వీరాంజనేయులు, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామం నుంచి ఉంతకల్లుకు వైసిపి భారీ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.మండలంలో,గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మెట్టు గోవింద రెడ్డి గ్రామస్తులకు అభివాదం చేసుకుంటూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ నాయకులు,పార్టీ




# నిట్టూరు గ్రామంలో పర్యటించిన హర్షవర్ధన్ రెడ్డి

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 12 :-
మండలంలోని నిట్టూరు గ్రామం లో పర్యటించి ప్రజల యోగ క్షేమాలను, వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటుగా, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించిన కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిఈ కార్యక్రమంలో యాడికి



మండలం వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు యాడికి మాజీ జెడ్పిటిసి వెన్నపూస వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానంద రెడ్డి, చందన.శివ. పిన్నేపల్లె శేఖర్ రెడ్డి నారాయణ రెడ్డి ప్రకాష్ రెడ్డి . సుబ్బారెడ్డి భాస్కర్ రెడ్డి.వి వెంకటేష్ తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# షేక్షానుపల్లి పంచాయతీలో జోరుగా ఎన్నికల ప్రచారం

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఉరవకొండ మండలంలోని షేక్షానుపల్లి, షేక్షానుపల్లి తాండ, రాచర్ల, కోనాపురం గ్రామాల్లో శుక్రవారం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేపట్టారు. విశ్వేశ్వరరెడ్డి ఇంటింటా తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైస్సార్సీపీని గెలిపించాలని ప్రజల్ని కోరారు. జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారని చెప్పారు. షేక్షానుపల్లి పంచాయతీలో 21 కోట్ల 22 లక్షల రూపాయల మేర డిబిటి నాన్ డిబిటి ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందని వెల్లడించారు. ఇలా ప్రతి గ్రామానికి మంచి చేసిన వ్యక్తి జగన్ ఒక్కడే అన్నారు.
ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

